క్లుప్తంగా

అంగన్‌వాడీల పనివేళలు మార్పు

ఇచ్ఛాపురం రూరల్: ఎండలు మండుతున్న దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాల పని వేళలు మార్పు చేయడం జరిగిందని సీడీపీవో పురాణం నాగరాజీ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేంద్రం పనిచేస్తుందని, మధ్యాహ్న భోజనం అనంతరం చిన్నారులను ఇళ్లకు పంపించడం జరుగుతుందన్నారు. యథావిధిగా కార్యకర్త, సహాయకురాలు సాయంత్రం 4 గంటల వరకు కేంద్రంలో అందుబాటులో ఉండాలని సూచించారు.

మెహర్‌బాబాకు ప్రత్యేక పూజలు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 21వ వార్డులో ఉన్నటువంటి గాంధీనగర్‌లో మెహర్ బాబాకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామాజిక కార్యకర్త దున్న గురుమూర్తి మాస్టారు స్వగృహంలో పూజలతో పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఖగపతి, వాలి, శివరాం, కామేశ్వరరావు, దున్న గురుమూర్తి, తేజ, రమేష్, రవి, కుమారస్వామి, చక్రవర్తి, కొత్తపల్లి చిన్నారావు, దున్న సునీత పాల్గొన్నారు.

జగన్నాథరావుకు పదవిపై హర్షం

మందస: మేజరు పంచాయతీ మందస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సిందిరి జగన్నాథరావు(జగన్)ను నియమించడంపై పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సమర్థుడికి అధ్యక్ష పీఠం దక్కిందని, అందరూ కలసికట్టుగా పని చేయాలని సూచించారు. పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, రాబోయే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం అందజేత



బాలకృష్ణ కుటుంబానికి సాయమందిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని సిద్ధిగాం పంచాయతీ ఉప్పరిపేట గ్రామానికి చెందిన కఠారి బాలకృష్ణ ఒడిశాలో పనిచేస్తూ ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు దెబ్బ తగలడంతో మెదడు ఆపరేషన్‌కు రూ.లక్షలు వ్యయం అవుతుందని వైద్యులు చెప్పడంతో పంచాయతీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గున్న రమణ స్పందించారు. కటక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలకృష్ణ కుటుంబానికి యువకులు చందాలు వేసుకుని రూ.25,100లు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మళ్ల వెంకటప్పారావు, బొంగి నరేష్, మళ్ల కల్యాణ్, జనార్దన, బొంగి రవి, శివాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణకే ఉపాధి పనులు



వేతనదారులకు ఉపాధి కార్డులు అందజేస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో వలసలు నివారించేందుకు ఉపాధి పనులు చేపట్టడం జరుగుతోందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని అరకభద్ర గ్రామంలో ఉపాధి పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త వేతనదారులకు జాబ్ కార్డులు అందజేశారు. తేలుకుంచి గ్రామంలో సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి ఉపాధి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాడి కాంచన, రంగాల కృష్ణారెడ్డి, మంగి హేమావతి, మేరుగు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్తుకు శుభాకాంక్షలు

కవిటి: ఎమ్మెల్సీ నర్తు రామారావును కొత్తపుట్టుగలోని తన నివాసంలో సోంపేట మండలంలోని పశువైద్యశాలల సిబ్బంది, పశువైద్యాధికారులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సక్రమంగా పనిచేసి, పాడి రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. 8వ వార్డు కాడివీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, 11వ వార్డు కస్పామహంతి వీధిలో కాలువ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, వార్డు కౌన్సిలర్లు పి.మధుమూర్తి, ఎ.లీలారాణి, కో-ఆప్షన్ సభ్యుడు సాలిన ఢిల్లీ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యలు పరిష్కరించాలి

సోంపేట: మండలంలోని పొత్రకొండ పంచాయతీ పరిధిలో సాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌ను ఆ గ్రామ సర్పంచ్ బీసీ ఖగేశ్వరరావు, స్థానిక రైతులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. గోపాలపురం బట్టి, పట్టీల బట్టీ ముదుముల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి ఎంపీపీ సానుకూలంగా స్పందించారు.

మొదటి రోజు ప్రశాంతం

- ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



ఇచ్ఛాపురం రూరల్: కుమార్తెకు ముద్దు పెడుతూ బెస్ట్ ఆఫ్ లక్ చెబుతున్న తల్లి



కోటబొమ్మాళి: బాలుర హైస్కూల్‌లో తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ఈశ్వరమ్మ



టెక్కలి: బాలికల ఉన్నత పాఠశాలలో స్క్రైబ్ సాయంతో పరీక్ష రాస్తున్న దివ్యాంగుడు



టెక్కలి: బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి తదితరులు

టెక్కలి: జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని మొత్తం 5 పరీక్ష కేంద్రాల్లో 892 మంది విద్యార్థులను కేటాయించగా, 889 మంది విద్యార్థులు హాజరయ్యారు. టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, సర్వశిక్షా అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఆర్.జయప్రకాశ్, ఎంఈవో డి.నాగభూషణరావు తదితరులు పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

కోటబొమ్మాళి: మండలంలోని 5 పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్ష జరిగింది. స్థానిక బాలుర హైస్కూల్-ఏ కేంద్రంలో 229 మంది, కోటబొమ్మాళి-బి కేంద్రంలో 210 మంది, కోటబొమ్మాళి బాలికల హైస్కూల్‌లో 148 మంది, నిమ్మాడ హైస్కూల్‌లో 112 మంది, తిలారు హైస్కూల్‌లో 68 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈవో సీహెచ్ గోవింద తెలిపారు. ఎస్ఐ షేక్ మహ్మద్ అలీ అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ కోటబొమ్మాళి బాలుర హైస్కూల్‌లోని ఏ, బీ కేంద్రాలను తనిఖీ చేశారు.

కాశీబుగ్గ: జంట పట్టణాల్లో ఉన్నటువంటి 8 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షకు 1489 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా, 1465 మంది విద్యార్థులు తొలిరోజు పరీక్ష రాసినట్లు పలాస మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని 6 కేంద్రాల్లో 1,423 మంది విద్యార్థులకు గాను, 12 మంది గైర్హాజరయ్యారని ఎంఈవో కురమాన అప్పారావు తెలిపారు.

సంతబొమ్మాళి: స్థానిక ఉన్నత పాఠశాలలో 181 మంది, దండుగోపాలపురంలో 149 మంది, నౌపడలో 171 మంది, బోరుభద్రలో 177 మంది, బోరుభద్ర ప్రైవేటు పాఠశాలలో 93 మంది విద్యార్థులు పరీక్షలను రాశారు. మొత్తం 775 మందికి గాను 771 మంది రాయగా, నలుగురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, ఇతర సౌకర్యాలను అధికారులు కల్పించారు.

కంచిలి: మండలంలోని జెడ్పీహెచ్ స్కూల్ మఠం సరియాపల్లిలో 200 మందికి గాను 197 మంది, ఏపీ మోడల్ స్కూల్ మఠం సరియాపల్లిలో 185 మంది, కంచిలి జీఎంజీ స్కూల్‌లో 200 మందికి గాను 196 మంది, కంచిలి ఏపీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్లో 147 మందికి గాను 142 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా 732 మందికి గాను 12 మంది విద్యార్థులు గైర్హాజరవ్వడంతో 720 మంది పరీక్ష రాశారు. పరీక్షల ప్రక్రియను మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ పర్యవేక్షించారు.

సోంపేట: మండలంలో సోంపేట, బారువ, మామిడిపల్లి పరిధిలోని 7 కేంద్రాల్లో పది పరీక్షలు విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 1,115 మంది విద్యార్థులకు గాను ఆరుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖాధికారి ఎస్.జోరాడు తెలిపారు.

ఇచ్ఛాపురం: పట్టణంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో 147 మంది హాజరవ్వగా, ప్రభుత్వోన్నత పాఠశాల కేంద్రంలో 233 మందికి గాను ముగ్గురు గైర్హాజరయ్యారు. స్వర్ణభారతి పాఠశాల కేంద్రంలో 263 మందికి ఒకరు గైర్హాజరయ్యారు. పరీక్షలను డిప్యూటీ విద్యాశాఖాధికారి డైట్ ప్రిన్సిపాల్ ఎస్.తిరుమల చైతన్య, మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావులు పర్యవేక్షించారు.



ఇచ్ఛాపురం రూరల్: పరీక్షలకు వెళ్లే ముందు దేవున్ని దర్శించుకుంటున్న విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం



ఇచ్ఛాపురం రూరల్: సత్యసాయి పరీక్ష కేంద్రం వద్ద రూమ్ నంబర్లు వెతుకుతున్న విద్యార్థులు



కాశీబుగ్గ: కాశీబుగ్గ హైస్కూల్ వద్ద పోలీసుల బందోబస్తు



ఇచ్ఛాపురం రూరల్: పరీక్ష రాస్తున్న విద్యార్థులు



సంతబొమ్మాళి: నౌపడ పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు



కంచిలి: పరీక్షా కేంద్రంలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు



కంచిలి: పరీక్ష కేంద్రానికి వెళ్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులు

సబ్ కలెక్టర్ స్పందనకు 13 వినతులు



రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 13 వినతులు వచ్చాయి. తమ పొలాల మీదుగా పోర్టుకు రోడ్డు వద్దని మండలంలోని బన్నువాడ, మోదుగువలస, వేములవాడ, విశ్వనాథపురం, పితాపురం తదితర గ్రామాలకు చెందిన రైతులంతా విన్నవించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. వెనుకబడిన ఈ ప్రాంతానికి పోర్టు వలన ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, దీనిపై రైతులంతా పునరాలోచన చేయాలని సూచించారు. గ్రామసభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటామని పేర్కొన్నారు. అలాగే కోటబొమ్మాళిలో పెద్ద చెరువు ఆక్రమణలను తొలగించాలని సర్పంచ్ కె.సంజీవరావుతో పాటు పలువురు ఫిర్యాదు చేశారు. సంతబొమ్మాళి మండలం సర్వాపురం గ్రామంలో సెల్‌ఫోన్ టవర్‌ను ఏర్పాటు చేయవద్దని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. టెక్కలి మండలం లింగాలవలస గ్రామంలో ఎన్.గోవిందరాజులు అనే వ్యక్తి తప్పుడు భూపత్రాలు సృష్టించి రైతుల మధ్య తగాదాలు పెడుతున్నారంటూ ధవళ శరత్ ఫిర్యాదు చేశారు. బన్నువాడ గ్రామంలో 49ఆర్ సాగునీటి కాలువకు మరమ్మతులు చేయాలని పోలాకి వాసుదేవరావు విన్నవించారు. సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కవిటిలో వైఎస్సార్ ఆసరా సంబరాలు



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు తదితరులు

కవిటి: మహిళా సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో మండల పార్టీ కన్వీనర్ కె.ప్రకాష్ అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా సంబరాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాదయాత్రలో ఇచ్చిన హామీలను 95 శాతం నెరవేర్చి సంక్షేమ ప్రదాతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు రూ.రూ.96.41 కోట్లు ఆసరా పథకం కింద ఆర్థిక ప్రయోజనాన్ని కల్పించినట్లు తెలియజేశారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ డీవీవీ విద్యాసాగర్, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ ఎంపీపీలు పి.నేతాజీ, కె.గోపయ్య, జేసీఎస్ కన్వీనర్ జె.యుగంధర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వై.నీలయ్య, మండల వ్యవసాయ సలహా మండలి కన్వీనర్ కృష్ణారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు పి.చంద్రశేఖర్, ఎంపీడీవో సూర్యనారాయణ, డీఆర్‌డీఏ ఏపీవో మోహనరావు, ఏపీఎం కె.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

'పండగలా నిర్వహించాలి'



దేవుపురంలో కిట్లు అందజేస్తున్న దృశ్యం

నందిగాం: పార్టీ ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం కోరారు. మండలంలోని కావ్య తెంబూరు, కవిటి అగ్రహారం, పెద్దబాణాపురం, దేవుపురం, పెద్దలవునిపల్లి, హరిదాసుపురం, లఖిదాసుపురం సచివాలయాల పరిధిలో కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కన్వీనర్లు, గృహ సారథులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో కింతలి ధర్మారావు, యర్ర చక్రవర్తి, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, తమిరె పాల్గుణరావు, కణితి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని తర్లిపేట, దంత, చిన్నసాన, కొత్తపల్లి, యలమంచిలి, లఖందిడ్డి, గంగరాం సచివాలయాల పరిధిలోని గృహ సారథులకు సచివాలయాల కన్వీనర్‌ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు జగనన్నే మా భవిష్యత్ కిట్లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి జనార్దన, ఎంపీటీసీలు డి.రామకృష్ణ, బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

'విస్తృతంగా ప్రచారం చేయాలి'



గృహ సారథులకు కిట్లు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా అందజేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మండల జేసీఎస్ ఇన్‌చార్జి శిగిలిపల్లి మోహన్ కోరారు. మండలంలోని అయోధ్యపురం, గూడేం, నర్సింగపల్లి, బూరగాం, టెక్కలి-4 గ్రామ సచివాలయాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయకులు ఆర్.జయమోహన్, పి.రాకేష్, ఎస్.అప్పలస్వామి, జి.తేజ, జె.తిరుమలరెడ్డి, పి.సుధాకర్, పి.వీరవసంత్, జి.బుడ్డు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కాశీబుగ్గ: పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా గ్రామం కొండివీధికి చెందిన మామిడి లక్ష్మీదేవి అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో ఆమెకు అదే గ్రామానికి చెందిన హెల్పింగ్ వారియర్స్ సభ్యులు బుధవారం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆమె ఎవరూలేని అనాథ కావడంతో దాతలు ఎవరైనా సాయం అందించాలంటే 91826 42395 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

కంచిలి: మండల కేంద్రం కంచిలి(సోంపేట రైల్వేస్టేషన్ ఆవరణ)లో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాన్ని కమిటీ ప్రతినిధులు వై.కొండలరావు, ఎస్.తిరుపతి, ఉమామహేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు. కార్యక్రమానికి మండల వైఎస్సార్‌సీపీ నేత ఇప్పిలి కృష్ణారావు, వైద్యుడు కొంచాడ అప్పలరాజు తదితరులు హాజరయ్యారు.

కవిటి: మండలంలోని ఆర్.భైరిపురం సీతారామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం సీతారామచంద్రమూర్తికి పట్టాభిషేక మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఉత్సవాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కిడ్నీ బాధితురాలికి ఆపన్న హస్తం



బాధితురాలికి నగదు అందజేస్తున్న దాతలు

కవిటి: మండలంలోని మాణిక్యపురం కేంద్రంగా పనిచేస్తున్న అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు అదే గ్రామానికి చెందిన కిడ్నీ బాధిత మహిళ సుశీల బెహరాకి ఆపన్న హస్తం అందించారు. ఆమెకు డయాలసిస్ చేసేందుకు వేసిన ఫిష్టులా పాడైపోయింది. దీంతో సీతయ్య ఫౌండేషన్, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు కలిసి రూ.3,000 నగదుతో పాటు రేషన్ బియ్యం సోమవారం అందించారు.

నేడు కంచమ్మ చల్లదనం సమావేశం

కంచిలి: మండల కేంద్రంలో కొలువైన్న కంచమ్మ తల్లి అమ్మవారి చల్లదన మహోత్సవం జరిపేందుకు మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో నిర్వహించనున్న సమావేశానికి దత్తత గ్రామాల పెద్దలు, కంచిలి గ్రామస్తులు హాజరవ్వాలని కోరారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమ విద్య



లిప్సరాణీ గౌడోను సన్మానిస్తున్న దృశ్యం

మందస: ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమ విద్య అందుతోందని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, బుడారిసింగి పంచాయతీ సర్పంచ్ సురేష్‌కుమార్ పాణిగ్రాహి అన్నారు. జిల్లాస్థాయిలో జరిగిన మేధ సమ్మాన్ ప్రతిభ-2023 పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన బుడారిసింగి ఎంపీయూపీ పాఠశాల విద్యార్థిని లిప్సరాణీగౌడోను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రభుత్వ విద్య పటిష్టంగా మారిందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు మరింత రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నల్ల నీలకాంత్, ఉపాధ్యాయులు ఉపేంద్రబెహరా, రవీంద్రజలశి, శంకర్‌మహరణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోషణ పక్వాడా



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: గత పదిహేను రోజుల నుంచి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ పక్వాడా కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా బిర్లంగి, భవానీపురం సెక్టారులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలను కార్యకర్తలు ప్రదర్శించారు. మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు మాట్లాడుతూ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రభుత్వం ఈ ఏడాదిని ప్రకటించిందని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు వీటితో తయారు చేసిన పదార్థాలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్యరెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, రంగాల జానీరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆవీ పురుషోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

200 మందికి కంటి పరీక్షలు




ఆపరేషన్లకు పయనమవుతున్న వృద్ధులు

కాశీబుగ్గ: పలాస సాయిప్రశాంతి మందిరంలో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మంది వృద్ధులకు సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 60 మందికి కాటరాక్ట్ ఆపరేషన్‌కు రిఫర్ చేశారు. కార్యక్రమంలో కంటి వైద్యుడు డాక్టర్ సురేష్, క్యాంప్ కో-ఆర్డినేటర్ సాయికుమార్, సత్యసాయి జిల్లా ప్రతినిధి జీసీహెచ్ శ్రీనివాసరావు, కన్వీనర్ జగదీష్, శరత్, కామేశ్వరరావు, సూర్యప్రకాష్, కౌంతేయుడు, శ్రీను, కృష్ణస్వామి, కృష్ణ, శేఖర్, మహిళా సేవాదళ్ అరుణ, లతా పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని జె.బెల్లువడ గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరంలో 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఏడుగురికి కళ్లద్దాలు అవసరమని గుర్తించగా, మరో 10 మందికి మందులు పంపిణీ చేశారు. ఐదుగురికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎ.జయరాం తదితరులు పాల్గొన్నారు.

తిలక్ పరామర్శ



లోకనాథంను పరామర్శిస్తున్న పేరాడ తిలక్

నందిగాం: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ సోమవారం పరామర్శించారు. హరిదాసుపురంలో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ మజ్జి ఆనందరావు కుటుంబ సభ్యులను, పెద్దతామరాపల్లిలో తండ్రిని కోల్పోయిన బొంపరామారావును, మాదిగాపురంలో మృతి చెందిన రోణంకి రాఘవులు, రోణంకి సీతారాంల కుటుంబ సభ్యులను, చిన్నలవునిపల్లిలో మృతి చెందిన కవిటి తిరుమలరావు కుటుంబ సభ్యులను, పెంటూరులో మేనమామను కోల్పోయిన అట్టాడ రమేష్‌ను, నందిగాంలో తల్లిని కోల్పోయిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అక్కురాడ లోకనాథంను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, కురమాన బాలకృష్ణారావు, చిన్ని జోగారావు, జడ్యాడ జయరాం, కురమాన ఉత్తం, పిన్నింటి అజిత్, బొమ్మాళి గున్నయ్య, బోరుభద్ర సోమేశ్వరరావు, కవిటి వీరన్న, రోణంకి బాబూరావు, ధర్మారావు, తమిరె దేవేంద్ర, సైలాడ లావన్న, తమిరె వివేకానంద, జానీ, మోహనరావు తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ వెళ్లి వివరించాలి

ఇచ్ఛాపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికీ వెళ్లి వివరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. మున్సిపాలిటీలోని 4, 23, 9, 10, 14, 15 వార్డు సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులతో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ప్రచార విభాగం, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, ప్రత్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.